నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

బుధవారం 6 డిసెంబర్ 2023 | WEDNESDAY, DECEMBER 6, 2023 | JAGTIAL | పేజీలు : 8 PAGES

# ఓటమెరుగని గంగుల

..మధ్యపేజీలో

23 ఏండ్లలో వరుస విజయాలు





- కరీంనగర్ నియోజకవర్గం నుంచి తిరుగులేని నేతగా ఎదిగిన గంగుల కమలాకర్
- మున్సిపల్ కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానం
- తాజాగా నాలుగోసారి గెలిచిన మొదటి ఎమ్మెల్యేగా రికార్డు
- ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల నిరాధార ఆరోపణలు
- అక్కున చేర్చుకొని ఆశీర్వదించిన ప్రజలు
- ప్రతిపక్షాలకు చెంపపెట్టులా తీర్పు
- పనితీరే అండగా నిలుస్తున్నదన్న విశ్లేషకులు

అత్యధిక ఓటర్లున్న కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ గడ్డపై గంగుల కమలాకర్ చరిత్ర సృష్టించారు. ఈ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు సార్లు గెలిచిన మొదటి ఎమ్మెల్యేగా రికార్డు సొంతం చేసుకున్నారు. గతంలో స్వర్గీయ జువ్వాడి చొక్కారావు మూడు సార్లు ఎన్నికైనా.. ఆయన రెండు సార్లు మాత్రమే వరుసగా గెలుపొందారు. కానీ, గంగుల మాత్రం 2018లోనే హ్యాట్రిక్ సాధించారు. తాజా, ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌పై విజయం సాధించి, నాలుగోసారి జయకేతనం ఎగురవేశారు. 2000 సంవత్సరంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన, 23 ఏండ్ల కాలంలో ఓటమి ఎరుగని నేతగా ఎదిగారు. నాటి నుంచి నేటి వరకు ప్రతి ఎన్నికలోనూ విజయం అందుకుంటున్నారు. ఆయనను ఓడించేందుకు ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియా వేదికగా లేనిపోని ఆరోపణలు చేస్తున్నా.. కుట్రలు, కుతంత్రాలు చేస్తూ విషం చిమ్ముతున్నా.. ప్రజలు మాత్రం గంగులకే పట్టం కడుతున్నారు. అతి పెద్ద నియోజకవర్గమైన కరీంనగర్ గడ్డపై వరుస విజయాలు అందుకోవడం అంతా ఆషామాషీకాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సేవ, పని తీరే ఆయనకు అండగా నిలుస్తున్నాయని చెబుతున్నారు.

- కరీంనగర్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# తుఫాన్.. వణుకు



..మధ్యపేజీలో

- ఉమ్మడి జిల్లాలో 'మిగ్‌జాం' ప్రభావం
- రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు
- అక్కడక్కడా వర్షాలు.. రోజంతా చల్లని గాలులు
- పడిపోయిన పగటి ఉష్ణోగ్రతలు
- వణుకుతున్న జిల్లావాసులు

మిగ్‌జాం తుఫాన్ ఎఫెక్ట్ ఉమ్మడి జిల్లాపై పడింది. రెండు రోజులుగా వణుకు పుట్టిస్తున్నది. వాతావరణంలో సంభవించిన మార్పులతో మంగళవారం రాత్రి నుంచే అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు చలి తీవ్రత పెరగడంతోపాటు రోజంతా చల్లని ఈదురు గాలులు వీస్తున్నాయి. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల పవనాలతో చలి తీవ్రత మరింత పెరిగే ముప్పు కనిపిస్తున్నది. ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు 26 డిగ్రీలకు పడిపోగా, ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, చిన్నారులు అతి జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, మారిన వాతావరణ మార్పులతో పంటలకు ఎలాంటి ముప్పు ఉండదని అధికారులు చెబుతున్నారు. - కరీంనగర్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ)



## ప్రజా తీర్పును శిరసావహిస్తా

..8లో

- ఇన్నేండ్లు నన్ను ఆదరించినవారికి కృతజ్ఞతలు
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

# పోరాడి ఓడిన చల్మెడ

..మధ్యపేజీలో



**రాజన్న గడ్డపై బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనరసింహారావు రాజీలేని పోరు**

- అన్ని వర్గాలనూ కలుపుకొని ప్రచారం
- అభ్యర్థి కొత్తే అయినా ప్రజల నుంచి ఆదరణ
- గెలిపించేందుకు ఎన్నో అవకాశాలు
- సొంత పార్టీలోనే వెన్నుపోట్లు?
- ఫలితంగానే ఓటమి అంటున్న గులాబీ శ్రేణులు

భారత రాష్ట్ర సమితికి పెట్టని కోటలా ఉన్న వేములవాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ ఓటమికి కారణాలు ఏమిటన్న చర్చ ప్రస్తుతం ఆ పార్టీలోనే నడుస్తున్నది. టికెట్ వచ్చిన మరుక్షణం నుంచే.. రాజన్న గడ్డపై రాజీలేని పోరు సాగించిన ఆయన, ఎందుకు ఓడారన్న అన్న అనుమానం తలెత్తుతున్నది. అభ్యర్థి కొత్త వ్యక్తే అయినా.. ఆరంభం నుంచీ అన్ని వర్గాలను కలుపుకొని ప్రచారం చేసి, ప్రజల మెప్పు పొందిన చల్మెడ ఓటమి వెనుక అసలు కుట్రలు ఏమిటన్న దానిపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. సొంత పార్టీలోనే జరిగిన వెన్నుపోట్ల కారణంగానే ఆయన ఓడిపోయారని శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

- కరీంనగర్, డిసెంబర్ 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

..మధ్యపేజీలో

## ప్రజల మనసు గెలిచిన 'పాడి'

- హుజూరాబాద్ ఎమ్మెల్యేగా జయకేతనం
- ప్రత్యర్థుల ఎత్తులు చిత్తు చేస్తూ ముందుకు
- ఆది నుంచీ జనంతో మమేకం
- ఈటలకు చెక్‌పెట్టిన ప్రజానీకం



పాడి కౌశిక్‌రెడ్డి హుజూరాబాద్ ప్రజల మనసును గెలిచారు. తాజా ఎన్నికల్లో బడా నేతను ఢీకొట్టి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి అయిన ఈటల రాజేందర్‌పై ఏకంగా 16,873 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

- హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 5



## చిన్నారులతో మమేకమై..

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ మంగళవారం చిన్నారులతో సరదాగా గడిపారు. జూలపల్లి మండలం కాచాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఒకటి, రెండో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. పిల్లలూ ఏం నేర్చుకుంటున్నారు? మీ టీచర్ బాగా చెబుతున్నారా..? హోం వర్క్ చేస్తున్నారా..? బొమ్మలు గీస్తారా..? పాటలు పాడుతారా..? ఇలా ఎన్నో ప్రశ్నలు వేస్తూ.. సమాధానాలు రాబట్టారు.

- జూలపల్లి, డిసెంబర్ 5

## జాతీయ ఉత్తమ రైతుగా ఆర్సీరెడ్డి

- వినూత్న పంటల సాగులో ఆదర్శంగా గోపాల్‌రావుపేట రైతు

..మధ్యపేజీలో

## ప్రజా సమస్యలపై పోరాడుతాం

..8లో

- ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం
- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి